

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 7 జులై 2025

పేజీలు 11







## ప్రభుత్వ ఖజానాకు
# మాజీ ఎమ్మెల్యే కన్నం?

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బిదయ్యపు మధుసూదన్ రెడ్డి ప్రభుత్వ ఖజానాకు కన్నం వేయడం జరిగింది. వైయస్సార్ పార్టీ పరిపాలనలో అప్పటి ఏపీఐఐసీ చైర్మన్ నగిరి ఎమ్మెల్యే ఆర్కే రోజా. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి. శ్రీకాళహస్తి తాహసిల్దార్. డిప్యూటీ తాహసిల్దార్. ఆర్ఐ. వీఆర్వోలకు తాయిలాలు ఇచ్చి శ్రీకాళహస్తి మండలం ఇనగలురు రెవెన్యూ సర్వే నెంబర్ 181 బ్లాక్ లొ ఉన్న భూమి కంటే ఎక్కువ చూపించి ఒక్కో ఎకరాకు 17 లక్షల 50 వేలు పరిహారం తీసుకోవడం జరిగింది. ఇనగలూరు సర్వే నెంబర్ 181 బ్లాక్ లో 318 ఎకరాలు ప్రభుత్వ అసైన్మెంట్ భూములు ఉంటే, 400 ఎకరాలు ఉన్నాయని రికార్డులు తారుమారు చేయించి ప్రభుత్వ

మిగతా 2లో..



## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా
# హోమ్ స్టేలు..

**మాటుగా పేకాట, వ్యభిచారం నిర్వహణ, సీసీ కెమెరాలు ఉండవు..**
**హోమ్ స్టేలపై కొరవడిన పోలీసుల నిఘా...**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక నగరము తిరుపతిలో ఇటీవల వెలసిన హోం స్టేలలో అసాంఘిక కార్యక్రమాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. హోం స్టేలలో వ్యభిచారం, పేకాట జోరుగా కొనసాగుతోంది. హోమ్ స్టేలపై జిల్లాలో పోలీసుల నిఘా పూర్తిగా కొరబడిందని చెప్పవచ్చు. ఇటీవల తిరుపతి నగరంలోని హోం స్టే లలో వ్యభిచారం, జూదం ఆడుతూ పోలీసులకు పట్టుబడిన సంఘటనలు కూడా అనేకంగా చోటుచేసుకున్నాయి. కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న హోం స్టే ల నుండి పోలీసులకు నెల వారి మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. జిల్లాలో హోమ్ స్టేలు ఎలాంటి లైసెన్సులు లేకుండా,

మిగతా 2లో

# నాయుడుపేటలో భారీ చోరీ

55 సవర్ల బంగారం, రూ.3లక్షల నగదు అపహరణ

నాయుడుపేట మార్కెట్ సెంటర్లో చోరీ ఘటన

2లో















# ప్రభుత్వ ఖజానాకు మాజీ ఎమ్మెల్యే కన్నం..?!

(మొదటిపేజీ తరువాయి)



ఖజానాకే కన్నం వేయడం జరిగింది. దీని ఫలితంగా ప్రభుత్వ ఖజానా దివాలా తీయడం జరిగింది . ఒక్కో ఎకరా 17 లక్షలు 50 వేలు పరిహారం తీసుకుని కోట్ల రూపాయల సంపాదించారు. నాయుడు పేట గిరిధర్ రెడ్డి. అరవింద్‌లు బినామీలుగా తయారై కోట్లు రూపాయలు సంపాదించారు. వీరుపై సమగ్ర విచారణ జరిపి దోస్తులను శిక్షించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఖజానాకు కన్నవేసిన వైయస్సార్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మంత్రి అనగానితో ఎమ్మెల్యే బొజ్జల భేటీ



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ఆదివారం విచ్చేశారు. మంత్రి సత్యప్రసాద్‌తో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ కాళహస్తి నియోజకవర్గం సమస్యలపై చర్చించారు.

## తెలుగు భాష సంస్కృతుల రక్షణను ఉద్యమంలా కొనసాగించాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** తెలుగు భాష సంస్కృతుల రక్షణను ఉద్యమంలా కొనసాగించినప్పుడే భాషను కాపాడు కోగలుగుతామని ప్రముఖ శతావధాని కళా రత్న, ఆముదాల మురళి అన్నారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరం మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలుగుభాషా రక్షణకు తులసీనాథం నాయుడు దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మరో ముఖ్య అతిథి బెంగుళూరు నుండి విచ్చేసిన ప్రముఖ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడానికి మాతృభాష మంచిసాధనమన్నారు. కడప నుంచి విచ్చేసిన జాన మర్ది సాహితీ పీఠం నిర్వాహకులు విజయభాస్కర్ మాట్లాడుతూ కళామందిరంలో గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేసి పుస్తకాలను చదివించే పని కూడా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేయాలన్నారు. సంస్థ అధ్యక్షులు తులసీనాదం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించడానికి పద్యాలు బాగా ఉపయోగపడతాయన్నారు. 100కు పైగా పద్యాలు చెప్పిన 50మంది విద్యార్థులకు బహుమతులు అందించడంతో పాటు డాక్టర్ చింతకుంట శివారెడ్డి(కడప) ఏనుగు అంకమ నాయుడు, మల్లీరపు నాగార్జున, టెంకాయల దామోదరం, డాక్టర్ మాధవి, నడ్డి నారాయణ(తిరుపతి) ప్రకాష్ రెడ్డి, బెంగళూరు సాంబయ్య, విజయలక్ష్మి, రమ్య, పలమనేరు హేమాద్రి, సుధాకర్, ఎస్.ఆర్.పురం శాంతాభాస్కర్, చిత్తూరు డాక్టర్ నాగేశ్వరరావు, తెనాలికు వార్షికోత్సవ పురస్కారాలు అందించారు. డాక్టర్ మోని రచించిన భిన్నధ్రువాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ, డాక్టర్ మాధవి, మురళి, ప్రసాద్, దిలీప్, రమ్య, భారతి, జమున, నరసింహులు, బాలాజీ, విజయేంద్ర నాయుడు, వేదవతి, దామోదర్‌నాయుడు, మాధవరెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోతు మురళీధర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పోతు మురళీధర్ నియమితులయ్యారు. ఎస్వియు విద్యార్థిగా మురళీధర్ ఎన్ఎస్‌యుఐకి విశేష సేవలందించారు. తర్వాత వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగంలో కీలక వ్యక్తిగా పార్టీపై అభిమానంతో ఆయన అందించిన సేవలను గుర్తించి వైసీపీ రాష్ట్రఅధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రవిద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం రాయలసీమ విద్యార్థి విభాగం ఇన్చార్జ్ వి.హరిప్రసాద్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పించినందుకు పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న కాలంలో విద్యార్థి విభాగాన్ని మరింత పతిష్టపు కృషిచేస్తూ పార్టీ బలోపేతానికి తనవంతుగా నిరంతరం పోరాటం చేస్తామన్నారు.



## నారా లోకేష్‌ను కలిసిన పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా పర్యటనకు వెళుతున్న రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌ను రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం రాత్రి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్‌సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో హస్తకళలను అభివృద్ధి పరిచి కళాకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని మంత్రి నారా లోకేష్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు సూచించారు. ఇప్పటికే హస్త కలల కళాకారుల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించినట్లు నారా లోకేష్‌కు వివరించారు. అనంతరం మంత్రి లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు.



# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా... హోమ్ స్టేలు

(మొదటిపేజీ తరువాయి)

మెయింటెనెన్స్ సక్రమంగా లేకపోయినా కొంతమంది ఇళ్లను అద్దెకు తీసుకుని, మరి కొంతమంది పెద్ద పెద్ద భవనాలను అద్దెకు తీసుకుని హోమ్ స్టే లు నిర్వహిస్తున్నారు.

**తిరుపతి నగరంలో వీధికి రెండు, మూడు...** ప్రతి సందులోనూ ఒకటి రెండు హోమ్ స్టేలు వెలశాయి. కొన్ని హోమ్ స్టేల నిర్వహణ వల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యంగా ఇబ్బందులు పడుతున్నట్లు కూడా పోలీసులకు ఫిర్యాదులు అందాయి. హోమ్ స్టేలలో పోలీసులు సూచించిన నియమ నిబంధనలు పాటించిన దాఖలాలు అయితే ఎక్కడ కనపడటం లేదు.

**హోమ్ స్టే మాటుగా పేకాట, వ్యభిచారం..** తిరుపతి నగరంతో పాటు శ్రీకాళహస్తి, రేణిగుంట, తిరుపతి రూరల్ మండలం,తో పాటు శివారు ప్రాంతాలలో ఉన్న హోమ్‌స్టేలలో వ్యభిచారం, జూదం జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పేకాట రాయుళు సుమారు పదిమంది టీమ్‌గా ఏర్పడి ముందుగా నిర్ణ యించుకున్న ప్రకారం హోమ్ స్టేలకు చేరుకుంటారు. హోమ్ స్టే నిర్వాహకులకు, పేకాటరాయుళ్లకు ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా అర్ధరాత్రి వరకు జూదం నిర్వహిస్తారు. రోజుకొక ప్లేస్ మారుస్తూ పోలీసుల కంట పడకుండా ఎవరికి అనుమానంరాని సందులలో నిర్వహించే హోమ్‌స్టేలలో పేకాట, జూదం గుట్టుచప్పుడుకాకుండా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇటీవల జీవకోన, సుభాష్ నగర్ ప్రాంతాలలో హోమ్ స్టేలలో వ్యభిచారం నిర్వహిస్తూ ఉండడంతో అలిపిరి పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకుని మహిళలను విటులను అదుపులోకి తీసుకున్నారు. తిరుపతితోపాటు శ్రీకాళహస్తిలో కూడా హోమ్ స్టేలలో చుట్టుపక్కల మండలాలకు చెందిన వారు పేకాట ఆడుతున్నారనే సమాచారం. ఇకపోతే భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో వ్యభిచార కేంద్రాలుగా హోమ్ స్టేలలో ఏర్పాటుచేసి విటులకు సెల్‌ఫోన్ల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు కూడా తెలిసింది.

**హోమ్ స్టేల నిర్వహణతో... బోసిపోయిన హోటళ్లు...** తిరుపతి శ్రీకాళహస్తి వంటి పట్టణాలలో గత ఐదారేళ్ల నుండి హోమ్ స్టేల సంస్కృతి రావడంతో ఎన్నో దశాబ్దాలుగా పర్యాటకులు, భక్తులనే నమ్ముకుని హోటల్లు ఏర్పాటు చేసుకున్నవారికి మెయింటెనెన్స్ కూడా రాకపోవడంతో కొన్ని హోటల్‌లను మూసివేసిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. స్టార్ హోటలలో ఒక గదిని అద్దెకు తీసుకోవాలంటే సుమారుగా రూ.2500ల నుండి రూ.5వేలు వరకు చెల్లించాల్సి ఉంటుంది. అదే హోమ్ స్టేల్లలో విలాసవంతమైన రూములు కూడా 1500 నుంచి 2000 రూపాయలకు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఇతర రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి వచ్చే యాత్రికులు భక్తులకు హోమ్ స్టేలే ఆకర్షిస్తున్నాయి. దీంతో తిరుపతి నగరంలో హోటల్ రంగం వ్యాపారం 50 శాతానికి పడిపోయిందని ఓ స్టార్ హోటల్ నిర్వాహకులు చెప్పుకొచ్చారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబాలు విడిది చేసేందుకు హోమ్ స్టేల్లలో వెయ్యి రూపాయల నుండి 1500 మధ్యలో వసూలు చేస్తున్నారు. దీంతో హోం స్టే లలో ఉండేందుకే ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు.

**హోమ్ స్టేల్లలో సీసీ కెమెరాలు లేవు...** తిరుపతి నగరంతో పాటు శివారు ప్రాంతాలలో ఉన్న హోం స్టేలలో సీసీ కెమెరాలు అమర్చిన దాఖలాలు అయితే ఎక్కడ కనపడటం లేదు. ఒక 10% మంది మాత్రమే నిర్వాహకులు సీసీ కెమెరాలు అమర్చుకున్నట్లు తెలిసింది. ఇటీవల తిరుపతిలోని హోంస్టేలలో అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకుంటున్న నెపముతో హోమ్ స్టేల నిర్వాహకులతో పోలీసులు సమావేశం పెట్టితప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు ఎవరు అమలుపరిచిన దాఖలాలు అయితే కనపడటం లేదు.

**కొరవడిన పోలీసుల నిఘా....** జిల్లా అంతట ఉన్న హోం స్టేల నిర్వహణపై జిల్లా పోలీసుల నిఘా పూర్తిగా కొరవడిందనే చెప్పవచ్చు. కొన్ని హోమ్ స్టేల పోలీసుల రికార్డుల్లో కూడా లేవని తెలుస్తోంది. మామూలుగా ప్రధాన ప్రాంతాలలో, వీధులలో ఉండే హోటళ్లు లాడ్జిల నిర్వహణ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలకు సమాచారం ఉంటుంది. కానీ హోమ్‌స్టేలు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నట్లే ఇప్పటికీ సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు తెలిసిన దాఖలాలు లేవనే తెలుస్తోంది. వీధికొకటి, సందులో రెండు, మూడు అనధికారికంగా హోమ్ స్టేలు నిర్వహిస్తుండటంతో వాటి నిర్వహణ పోలీసులకు సమాచారంలేదని తెలుస్తుంది. హోమ్ స్టేలపై పోలీసుల తనిఖీలు ఉండవనే దృఢనమ్మకంతో పేకాట, వ్యభిచారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న హోమ్ స్టేల నుండి సంబంధిత పోలీస్ స్టేషన్లకు నెలవారి మామూళ్లు అందుతున్నాయనే సమాచారం. ఇప్పటికైనా ఎస్పీ ప్రత్యేక దృష్టిసారించి జిల్లా అంతట హోమ్‌స్టేల నిర్వహణపై నిఘా పెట్టి పోలీస్ యంత్రాంగం పేకాట, వ్యభిచారం వంటి వాటిని పూర్తిగా కట్టడిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## నాయుడుపేటలో భారీ చోరీ

**55 సవర్ల బంగారం, రూ.3లక్షల నగదు అపహరణ**

**నాయుడుపేట మార్కెట్ సెంటర్లో లో చోరీ ఘటన**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ముకాంబిక గుడి వీధిలో నివాసం ఉంటున్న గంగినేని హరేంద్రనాయుడు, సునీతల ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి సుమారు 55 సవర్ల బంగారు, రూ.3లక్షల నగదు, వెండి వస్తువులు అపహరించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. హరేంద్రనాయుడు తన కుటుంబసభ్యులతో కలిసి గూడూరులో జరిగిన జగన్నథ రథయాత్రకు వెళ్లి రాత్రి 9గంటలకు ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండడం చూసి ఇంట్లోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించడంతో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, సీఐ బాబిలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుడు హరేంద్రనాయుడు మాట్లాడుతూ బీరువాలో ఉన్న తమకు సంబంధించిన 30 సవర్ల బంగారు, రూ.50వేల నగదు, వెండి వస్తువులతో పాటు తమ స్నేహితురాలు ఎన్.సునీతకు సంబంధించిన 25 సవర్ల బంగారు, రూ.2.50లక్షల నగదును ఈ చోరీలో అపహరించుకు వెళ్లినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పోలీసులు హరేంద్ర నాయుడు ఇంటి సమీపంలో ఉన్న వారిని విచారించడంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.

## తిరుమల హాథీరాంజీ ఆధ్యాత్మిక సంస్థ విలువను కాపాడండి...గోవిందా..

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడికి పూర్వ సంస్థానంగా ప్రసిద్ధి చెందిన హాథీరాంజీ ఆధ్యాత్మిక సంస్థ తమ ప్రాంగణంకు విచ్చేయు యాత్రికులు, బంజారాలకు మెరుగైన అవసర సౌకర్యం చేయడంలో వెనుకంజలో ఉంది. ముఖ్యంగా అక్కడికి వచ్చు లంబాడీ లేదా సుగాలిలు విడిది కోసం డార్మెటరీ ఆశ్రయించిన వారికి కనీస అవసర మరుగుదొడ్లు మరమత్తులు నిర్వహణ లేనందున లోపల టాయిలెట్ పగిలిన విరిగిన మార్పు చేయకుండా అలసత్వం వల్లన అశుభ్రకరమైన స్తితి ఏర్పడింది దీనితో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళిన వారు దుర్గంధం తట్టుకోలేక వెనుదిరిగాలసిన వికారం. లెట్రిన్లులో ఎప్పటికప్పుడు పారిశుధ్యం చేయక నిర్లక్ష్యం ధోరణితో అసభ్యకరంగా ఉంటుంది. విడిది షెడ్ సమీపంలో కనీసం మూత్రశాల లేకపోవడం గమనార్హం. అక్కడ తట్టుకోలేని వారు బహిరంగంగా మూత్రవిసర్జన చేస్తున్నారు. తితిదే స్వచ్ఛభారత్ స్ఫూర్తితో అద్భుతమైన సేవలు అందిస్తున్నారు కానీ కొండమీద ఆలయం వద్ద ఉన్న హాథీరాంజీ విరుద్ధంగా ఉంది అధికారులు సిబ్బంది విధులు పర్యవేక్షణ ఉన్నా కానరాదు వీరి భాధ్యత ప్రవేశం గేట్ వద్ద కనీసం దారి సక్రమంగా లేదు. ఇకనైనా ఉన్నతాధికారి కస్టోడియన్ దృష్టి సారించి పరిష్కరించాలని బావాజీ కోరుతున్నారు.





## ధర్మరాజు ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ద్రౌపతి సమేత ధర్మరాజులు ఆలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం లేట్ వెంకట రమణమ్మ తోట విజయులు నాయుడు వారి జ్ఞానపకార్థం కుమారులు తోట పుష్ప, వెంకటేష్, తిరుపతి ఆధ్వర్యంలో గొప్ప అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు రవియాదవ్, సెక్రటరీ ఉపాధ్యక్షులు రవి కార్యదర్శి గౌతమ్ వర్మ, కోశాధికారి లక్ష్మిపతి మొదలియార్ ఉపకోశాధికారి సాయిరాయల్, భక్తులు పాల్గొన్నారు.



## కాన్పుల వార్డులో చిన్నారులకు దుస్తులు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపి, టౌన్ క్లబ్ ఆద్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని అపుడే పుట్టిన చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం గోరంట్ల రాంబాబు,సుజితల కుమారుడు గోరంట్ల. ఆర్యవర్ధన్ పుట్టినరోజు సందర్బంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజెఎఫ్ లయన్ ఆర్‌వి రావు, వైజేపీ క్లబ్ సెక్రటరీ లయన్ డివి మురళి కృష్ణ(సాయి లేబరేటరీ), ట్రెజరర్ లయన్ పి.గోపినాథ్ రెడ్డి, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శ్రీనివాస్ యాదవ్ ట్రెజరర్ ప్రసాద్ క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ మురళి నాయుడు ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మనోజ్ కుమార్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ స్వామి పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మురళి రాజు లయన్ రాజేంద్ర, లయన్ ప్రభాకర్ లయన్ హరి కృష్ణ లయన్ మణి, లయన్ ప్రభాకర్ రాజు, లయన్ శివ, లయన్ లేడీ ప్రభావతి లయన్ లేడి వాణి లయన్ కావేరి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జూనోసిస్ డేన పెంపుడు జంతువులకు వ్యాక్సిన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** జొనోసిస్ డే సందర్భంగా పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో పాడిరైతులు పెంపుడు జంతువుల యజమాను లకు సంక్రమణ వ్యాధులపై ప్రాంతీయ పశు దైవ్యశాల ఎడి సురేష్ అవగాహన కల్పించారు. ఆదివారం ప్రపంచ జొనోసిస్‌డే సందర్భంగా జంతువుల నుండి పశువులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులను జొనోటిక్ వ్యాధులపై అవగామన కల్పించారు. వైరస్ వలన వచ్చే వ్యాధులు రేబీస్, మెదడు వాపువ్యాది,స్వైన్ ఫ్లూ, ఇన్ ఫ్లూయంజా, బాక్టీరియా వలన వచ్చే వ్యాధులు ఆంథ్రాక్స్, టి.బి, లెప్టోస్పైరోసిస్, సాల్మో నెల్లోసిస్, లిస్టీరి యోసిస్, పారసైట్ల వలన వచ్చే వ్యాధులు అమీబియాసిస్, ఆస్కారియాసిస్,స్కేబీస్ వ్యాదులపై అవగాహన కల్పించారు. కుక్కలకు 45, 3 పిల్లులకు రేబిస్ వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలు వేసినట్లు డాక్టర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు, సిబ్బంది పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.



## రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముండ్ల పొదలను తొలగించరా



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం మండలం సురేంద్ర నగరం రోడ్డు నుండి అమ్మపల్లి క్రాస్ రోడ్ వరకు రోడ్డు ఇరువైపులా దెబ్బతిన్నను రోడ్డును మరమ్మత్తులు చేపట్టారు. అయితే తోటి కిరువైపులా ముళ్ళ కంపలు పెరిగి పోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగు తూనే ఉంది. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, రోడ్డు భవన శాఖ అధికారులు స్పందించి రోడ్డుకి ఇరువైపు లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ కోరారు.

## జాబ్ మేళాలో 24 మంది ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్స్ వెల్ఫేర్, కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి ఆచార్య అప్పారావు, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు హాజరై పూజా కార్యక్రమాల నిర్వహించి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు ఎంఆర్‌ఎఫ్ సంస్థ ప్రతినిధులు ఇంటర్వ్యూలకు 53 మంది పాల్గొనగా 24 మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో ఎస్వీయూ అధికారులు నియామక పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య మురళీధర్, డాక్టర్ పత్తిపాటి వివేక్, ఎంఆర్‌ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు : ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని ఉగ్గు మూడి, మత కా మూడి పంచాయితీ లలో. సూళ్లూరుపేట శాశన సభ్యురాలు నెలవల విజయశ్రీ, తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జీ నెలవల సుబ్రమణ్యం, సుపరి పాలనలో తొలి అడుగు ఇంటి. ఇంటికి మీ ఎమ్మె ల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీరికి పంచాయితీ ప్రజలు బ్రహ్మరథం పడుతూ ' హారతులు, ఇస్తూ పూల మీద నడిపించారు. అనంతరం ఆమె ప్రతి ఇంటికి వెళ్లి వారి యేగా క్షేమాలు తెలుసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సంవత్సర పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తెలియ పరస్తూ. మీకు తల్లికి వందనం మీ పిల్లలకు అందాయ లేదా అన్నా దానిపై ప్రతి గడపకు పోయి వారి సమస్యలను అడిగి తెలుసు కుంటూ చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబం ధించిన కరపత్రాలను అందచేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడుగు, బలహీన ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చి న సూపర్ 6 పథకాలను కట్టుబడి ప్రతి హామిని నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నారన్నారు. తల్లికి వందనం రాని వారు ఎవరైన ఉంటే నాదృష్టికి తీసుకొస్తే అధికారు లతో మాట్లాడి వారికి కూడ వచ్చే విరంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభు త్వంలో పేదలకు ఇచ్చే పెన్సన్ 3000 నుండి చెప్పన మాట ప్రకారం 4000 ఇచ్చి న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయుకులు కొక్కు శంకరయ్య, గాడి నారాయణ రెడ్డి,బాలయ్య, శ్రీనివాసులు రెడ్డి,సుబ్రమణ్యం, తిరుపాలు, వెంకటేష్, పుట్టు విజయ కుమార్, సూళ్లూరుపేట తహసిల్దార్ పెల్లూరు గోఫి నాథ్ రెడ్డి, యండిఓ మురళిక్రిష్ణ, మండల స్థాయి అధికారులు కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.





## పంచాయతీ కార్యాలయం ప్రారంభం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎన్.వి. కండ్రిగ గ్రామంలో రూ.34లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రారంబోత్సవానికి ముఖ్య అధి దులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి, విచ్చేశారు. వీరికి ఆ పంచాయితీ ప్రసడింట్ ప్రియదర్శిని ఆరుర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన భవనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీ గ్రామంలో తల్లికి వందనం పథకం అందిరికి అందిందా లేదా అనే అంశపై ప్రజలతో ముఖా. ముఖి మాట్లాడారు. అయితే కొంత మంది మాకు అందలేదని అన్నారు. దీంతో రాని వారిని గూర్చి అధికారులతో మాట్లాడి పరిస్కారం. చూపుతామని వారికి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు పరిపాలనలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నా రన్నారు. ఈ కార్యక్ర మంలో సుకుమార్, రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, రామక్రిష్ణా రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయుకులు కొక్కు శంకరయ్య, బుజ్జి, తిరుపాలు తదితరు లు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల జన్మదిన వేడుకలు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయలు 70వ జన్మదిన వేడుకలు తిరుపతిలో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రుయా ఆసుపత్రి వద్ద సింగంశెట్టి సుబ్బరామయ్య, సంగీత బాబు ల ఆధ్వర్యంలో బత్యాల చెంగల్‌రాయలు జన్మదినాన్ని పురస్కరించుకొని 100 మంది రోగులకు, పేదలకు అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ చంగల్ రాయులు హాజరై రోగులకు పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ బత్యాల చంగల్ రాయులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వెంకటేశ్వర స్వామి పద్మావతి సమేత ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆకాంక్షించామన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఆయన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తిరుత్తని వేణుగోపాల్, నైనారు జగదీష్, కాసారం హరీష్, జంగంముని సుబ్రహ్మణ్యం దేపూరి నగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు. ఆయనను కూటమి నేతలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య గూడూరు శాఖ ఆధ్వర్యంలో రెండో పట్టణ పరిధిలోని ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవనంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఆదివారం ఉదయం సంఘం అధ్యక్షులు అనిమెళ్ళ శివకుమార్ దంపతులు మరియు నెల్లూరు వాస్తవ్యులు పండితొ పన్యాసికులు విశ్రాంత తెలుగు పండితులు బ్రహ్మశ్రీ ఆలూరు శిరోమణి శర్మ దంపతుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50మంది దంపతులు పాల్గొని వ్రత కార్యక్ర మాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని డాక్టర్ జనార్దన్ రెడ్డి డాక్టర్ రోహిణి దంపతులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్‌రెడ్డి దంపతులు, నెల్లూరు వాస్తు ఆలూరు శిరోమణి శర్మ దంపతులను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు కడివేటి రామ్మూర్తి, సెక్రెటరీ చిట్టమూరుశ్రీనివాసరావు, ట్రెజరర్ విద్యా లలిత, కమిటీ సభ్యులు డిబి శ్రీనివాస్ వేప కొమ్మ నరసింహారావు పి పురుషోత్తంరావు, నెల్లూరు వాస్తవ్యులు విశ్వనాథ రవికుమార్ విశాఖపట్నం (జీఎస్టీ ఇన్స్పెక్టర్ భవ్య) వాలంటీర్లుగా మల్లికార్జున రావు శ్రీకాంత్ కార్తీక్, మహిళ సభ్యులు పాల్గొనడం జరిగినది.



## జగన్ ది పరామర్శ యాత్ర కాదు ..
# విధ్వంసం యాత్ర..
### - గాలి భాను ప్రకాష్ నగరి ఎమ్మెల్యే



**నగరి, మేజర్‌న్యూస్:** రైతులను రాజకీయ కోసం వాడుకోవటం వైసిపికే చెల్లింది.వైసీపీ నేతలు ఎప్పుడైనా మామిడి రైతులకు ఒక పైసా గిట్టుబాటు ధర ఇచ్చారా ఐదువందల కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టుకున్న జగన్...ఐదేళ్ళ కాలంలో ఐదు రూపాయలు అయినా మామిడి రైతులకు ఇచ్చాడా ? జగన్ పెద్దిరెడ్డి సహా వైసిపి ఫ్యాక్టరీల ద్వారా ఇరవై రూపాయిలకు కొనవచ్చు కథ.... ఎందుకు కొనడం లేదు.గత ఐదేళ్ల కాలంలో మామిడి రైతులకు వైసిపి నేతలు ఏం చేశారో చెప్పాలి...జగన్ ది పరామర్శ యాత్ర కాదు ...విధ్వంసం యాత్ర.కరోనా సమయంలో మామిడి రైతులకు ఒక్క రూపాయి సహాయం చేశారా... వైసిపి ఐదేళ్ళ కాలంలో ఎప్పుడైనా మామిడిని రైతుల వద్ద నుండి వైసీపీ కొనిందా?, గిట్టుబాటు ధర ఇచ్చిందా కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని రైతులు వారి మాయలో పడొద్దన్నారు.అసలు జగన్ పూతలపట్టుకు ఎందుకు వస్తున్నారు రైతులను ఏం చేద్దాం అని వస్తున్నాడో చెప్పాలన్నారు... జగన్ కు దమ్ముంటే మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం నడిపే గుజ్జు పరిశ్రమ దగ్గరకు వెళ్ళి జగన్ నిరసన వ్యక్తం చేయగలడా...సిండికేట్ గా మారి రైతులను ముంచేసింది వైసిపి నేతలు.

## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం ప్రారంభం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరుగనున్న జ్యేష్ఠాభిషేకం ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఆషాఢ మాసంలో తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి కైంకర్యాలు శతకలశ స్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కవచాధివాసం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, అర్చకులు, తదితర అధికారులు పాల్గొన్నారు.





## ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో ఆర్కే అబాకస్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో ఆర్కే అబాకస్ విద్యాసంస్థలు కు స్థానం సాధించింది.స్థానిక యూత్ హాస్టల్ నందు ఆదివారం రాపిడ్ అబాకస్ వేదిక్ మ్యాథమెటిక్స్ నందు 250 మంది చిన్నారులతో సామూహికంగా 30 నిమిషాలు ఏకధాటిగా ఒకేసారి మౌకిక (ఓరల్ )పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షలలో లండన్ ప్రతినిధులు ఆడిషన్స్ సబ్ట్రాక్షన్స్ డివిజన్స్ స్క్వేర్స్ క్యూబ్స్ అంశాలను పరీక్షించి, అందుకు సంబంధించిన రికార్డులను ఆర్కే అబాకస్ సంస్థ అధినేతలకు ఆర్.కె విమల, డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి లండన్ వండర్ బుక్ అఫ్ రికార్డు నందు చోటు లభించటం చాలా సంతోషమని ఆర్. కె సంస్థ చైర్మన్, డైరెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి , ప్రొఫెసర్ డీన్ ఐఐటీ తిరుపతి రామకృష్ణ సాయి గోత్రి, తో పాటు లండన్ ప్రతినిధులు తో అవార్డు పొందడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అపుస్మ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ డాక్టర్ యన్. విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు అబాకస్ విద్య చాలా ఉపయోగమని అందులో విజయం సాధించడం అవార్డు పొందడం సంతోషించాల్సిన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక విశిష్ట అతిథి అపస్మా స్టేట్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అబాకస్ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని అని, వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకొని విధంగా సైన్స్ అండ్ మ్యాథ్స్ సబ్జక్ట్స్ లో ముందుఅంజలో రావచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అప్పుస్మా స్టేట్ నాయకులు డీజీ రఘు,తిరుపతి జిల్లా నాయకులు ఓ వి ఆర్,రవీందర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,ఓం ప్రకాష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ కరస్పాండెంట్ స్ఫూర్తి,శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పోకోనాటి హరికృష్ణ, అన్నమయ్య డాన్స్ అకాడమి అధినేతలు డాక్టర్ శ్రీరామ్ బాబు, వినయ శ్రీ, క్యూర్ సెల్ రవిచంద్ర బాబు, ఎస్.కె కన్సల్టెన్సీ అధినేత శశి కుమార్ యాదవ్, మాస్టర్ టి అధినేత చిరంజీవి, శ్రీ శుభం ఫ్రూట్ బౌల్ అధినేత్రి సాయి శ్రీ లక్ష్మి, ఆర్ కె విద్య సంస్థల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.



## సత్యవేడు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించండి
### - స్మశానాలకు స్థలం కేటాయించి, దారి వసతి కల్పించండి
### - జిల్లా కలెక్టర్, జేసీలను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.శనివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్ వెంకటేశ్వర్లు, జేసీ శుభం బన్సల్ లను కలిసి సత్యవేడు లో పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, రెవిన్యూ సమస్యలకు పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు.సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్ వెంకటేశ్వర్లు, జేసీ శుభం బన్సల్ లకు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం విజ్ఞప్తి చేశారు.తన వినతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.



## ఘనంగా సీత రాములు కళ్యాణం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొప్పలమడుగులలో అయోధ్య సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అయోధ్యలోని సీత, రామ, లక్ష్మణ ఉత్సవ విగ్రహాలు వావిలి చేను-బొప్పలమడుగు గ్రామమునకు చేరుకున్నాయి. దీంతో గ్రామంలోని ప్రజలు సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకరించి పోయారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. సాయంత్రం రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు.



## సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి
### -ఎపిఎస్పిడిసిఎల్ సియండి కె. సంతోష రావు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు.డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలంపాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగా కొనసాగిన సమయంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అవిరళ కృషి చేశారన్నారు.అలాగే రక్షణ శాఖా మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను చాకచక్యంగా పరిష్కరించారని తెలిపారు.సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కే.గురవయ్య, పి.అయూబ్ ఖాన్,జనరల్ మేనేజర్ వై. వెంకటరాజు, జివిఎస్ఆర్ మూర్తి, టి. మధుసూధన్, పీఎం జైకేష్ యాదవ్,జి. అంజనప్ప,వెంకటసుబ్బయ్య, ప్రసాద్, ఎన్ కె.నరసింహస్త దితరులు పాల్గొన్నారు.



# గొప్ప విశిష్టతలు కలిగినది రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయం

**- రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయంలో కంచి కామకోటి పీఠాధిపతి**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయయానికి శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు వేంచేశారు. ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకుని ఆలయానికి వేంచేసిన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి గారికి ఆలయ ఈఓ హేమచంద్ర రావు, ప్రధాన అర్చకులు శంకర రాజ్ గురుక్కళ్ సాదర స్వాగతం పలికి సపర్యాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు గర్భాలయాల్లోని శ్రీ వాలీశ్వర స్వామి, శ్రీ కాళ భైరవ స్వామి, శ్రీ మరగదాంబిగ అమ్మవారులతో పాటు ఆలయంలో కొలువై ఉన్న దేవత మూర్తులను దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో కలియ తిరిగి పుష్కరిణీలోని నంది తీర్థాన్ని సేవించారు.



శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ ప్రాచీనమైన ఈ ఆలయం గొప్ప విశిష్టతలు కలిగి ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయ నిర్వహణ బాగుందని స్వామివారు కితాబిచ్చారు. ఈ సందర్భంగా పల్లవుల కాలం నాటి ఆలయ స్థల పురాణం, విశిష్టతలను ఆలయ అర్చకులు శంకర రాజ్ గురుక్కాల్ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారికి వివరించారు. ఏడాది ఏప్రిల్ 30న శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి గా దీక్షను స్వీకరించి శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు అనతి కాలంలోనే రామగిరి ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉందని అర్చకులు, ఆలయ ఈఓ తెలిపారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకర్లను అభినందించిన ముఖ్యమంత్రి

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో మునుపెన్నడు లేని విధంగా రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి కుప్పం ప్రాంతానికి మంచి పేరు తెచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోనే అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఉద్దేశించి కితాబు ఇచ్చారు. అదేవిధంగా మన కుప్పం విద్యార్థులు మరింత రాణించి జాతీయస్థాయిలో మన కుప్పం పేరు ప్రతిష్టలను మరింత పెంచేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అనూష 498 /500, భవ్య శ్రీ 496 అభినయశ్రీ 495, హాసిన బాయి 495, భానుప్రియ 494 దివ్యవాణి 491 ఈశ్వర ప్రసాద్ 491 మార్కులు సాధించారు. వీరిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తన నివాసానికి పిలిపించి టాపర్ విద్యార్థులకు మెడల్స్ వేసి మెమెంటో లతో అభినందించడం జరిగింది.





# 19 మందికి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 19 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. ఆదివారం సాయంత్రం లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే వ కార్యాలయం ప్రజా దర్బార్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన వారికి ఆర్థికంగా సాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. మొత్తం 19 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ. 13,75,362 మెగా చెక్కును అందించారు. నియోజకవర్గ పరిధిలో చిత్తూర్ అర్బన్ కి సంబంధించి తొమ్మిది మంది, చిత్తూరు రూరల్ సంబంధించి 7మంది, గుడిపాల మండలం పరిధిలో ముగ్గురికి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కాజూరు బాలాజీ, జయచంద్రనాయుడు , ఈశ్వర్, మోహన్ రాజ్, సీఎం విజయ, రఘు, విజయేంద్ర వర్మ, వరద, మోహన్ రెడ్డి, కంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన కాయం హరినాథ్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ తిరుపతి కి విచ్చేసిన సందర్భంగా, మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి. మండలంలోని ప్రాథమిక కేంద్రాలు కమ్మపల్లి, కుప్పం బాదురు కేంద్రాలలో సిబ్బంది కొరత ఉందని మండలంలోని హెల్త్ సెంటర్ లలోను సిబ్బంది, పంచాయతీలలో పారిశుధ్య కార్మికుల కొరత ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రానున్న వర్షా కాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో పారిశుద్ధ్యం, అంటురోగాలు,దోమల నివారణ కు మరింత ఎక్కువ ప్రాధాన్యత కల్పించి, జిల్లా ప్రజల ఆరోగ్య భద్రత పై ముందస్తు చర్యలు తీసుకోవాలి కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో చర్చించి రామచంద్రపురం మండలానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

# కూటమి పాలనపై ప్రజల్లో సంతోషం.. ప్రజా మద్దతుతో మెరుగైన పాలన

## పథకాల అమలుతో ప్రతి ఇంట్లోనూ ఆనందం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అప్పులపాలైన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదన్న నమ్మకం వారిలో నెలకొందని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం మండలం మామడుగు పంచాయతీ కేంద్రంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఆయన ఏడాది పాలనలో అందించిన తల్లికి



వందనం,గ్యాస్,పింఛన్లు పెంపు తదితర పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు అర్హులకు సక్రమంగా చేరుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ఆయన పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పట్ల జనమోదం లభించిందన్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకొని రానున్న నాలుగేళ్ళలో మరింత మెరుగైన పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వినతులను వెంటనే పరిష్కరించి సమస్యల పరిష్కార నివేదికను తన దృష్టికి రెండు రోజుల్లో తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కేంద్రంలో, రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందువల్ల అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయన్నారు. దీంతో ప్రతి ఇంట్లోనూ ఎదో ఒక ప్రభుత్వ పథకం అందుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత పాలనలో నీరుగారిన అన్ని వ్యవస్థలను అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చొరవతో కూటమినేతల సహకారంతో గాడిన పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన తమ అభిమాన నేతలకు మండల నాయకులతోపాటు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, నాయకులు ప్రసాద్ నాయుడు,రామ్మోహన్, సుబ్బా రెడ్డి, హరిబాబు, రామక్రిష్ణ, మురళీ, వినోద్, ప్రభాకర్, చంద్రా రెడ్డి, సోమశేఖర్ రెడ్డిలతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శయన ఏకాదశి సందర్భంగా భగవద్గీత పారాయణం



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో శయన ఏకాదశి సందర్భంగా భగవద్గీతలోని 18 అధ్యాయాలను సామూహిక పారాయణం చేశారు. తొలి ఏకాదశి కావడంతో వాసవి వనితకుల ఆధ్వర్యంలో మహిళలు శ్రీకృష్ణునికి విశేష పూజలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు రంగవల్లి సభ్యులు ఆర్యవైశ్య మహిళా మండల సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సూళ్లూరుపేటలో బైక్ ర్యాలీ..



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** 9 వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే 29వ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సూళ్లూరుపేట ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు. నాగేంద్రబాబులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. నాలుగు లేబర్ కోడ్ల రద్దుతోపాటు రూ.26,000/- కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆశ, అంగన్వాడి తదితర స్కీం వర్కర్ల రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధనకోసం ఈ సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని. వారు తెలియజేసారు. వందలాది రైతు సంఘాలకు నాయకత్వం వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా కూడా ఈ కార్యాచరణలో పాల్గొనాలని నిర్ణయించటమే కాకుండ, అదేరోజున గ్రామీణ బంద్ కు పిలుపునివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకట కృష్ణయ్య,నాయకులు బాలు, చెంచమ్మ, రామచంద్రయ్య, బాబు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## దళితుడిపై దాడి కేసుపై డీఎస్పీ విచారణ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పునబాక గ్రామానికి చెందిన అమాస దుర్గ అనే మహిళ అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తుల వల్ల అవమానంతో ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయం బయట పడడంతో పునబాక గ్రామానికి చెందిన యాగాని బెన్నీ మృతురాలి బంధువులతో కలిసి పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై మృతదేహంతో నిరసనలు చేపట్టారు. మృతురాలికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆ దళిత వ్యక్తిపై దాడి చేశారు. స్థానిక ఎస్సై కె.నాగరాజు దళితుడుపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు పెళ్ళకూరు పోలీస్ స్టేషన్ కు విచ్చేసి దళితుడి పై దాడి కేసు పై విచారణ చేపట్టారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం వర్ధంతి వేడుకలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రాం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగజ్జీవన్ రాం అన్నారు. చిన్నతనం నుంచే కుల వ్యవస్థ నుంచి వచ్చిన వివక్షను ఎదుర్కొన్నారు. మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ సాంఘిక న్యాయం కోసం ఆయన రాజ్యాంగ సభలో గట్టిగా వాదించారన్నారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. ససారం (బిహార్) లోని నియోజకవర్గానికి 1952 నుంచి 1984 వరకూ ఎనిమిది సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలాంటి మహోన్నత నాయకుడు జూలై 6 ,1986 లో మృతి చెందటం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కోశాధికారి మఠంపల్లి హరి, మండే రావు, వెంకటరామయ్య, బి. కిషోర్, వామనమూర్తి, వెంకటరమణ, పి. సుబ్రహ్మణ్యం, ఎల్లప్ప, రామ్మూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా హర్ష టయోటా షోరూం ప్రారంభం



**తిరుపతిప్రతినిధి, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హర్ష టయోటా నూతన షోరూం ను ఆదివారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్, అలిపిరి సీఐ రామకిషోర్ ముఖ్య అతిథులుగా హాజరు కాగా షోరూం అధినేత పృథ్వీరెడ్డితో రిబ్బన్ కట్ చేసి షోరూం ఆరంభించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా హర్ష టయోటా షోరూం కస్టమర్లు సేవలు విస్తృతం చేసేందుకు నూతన షో రూమ్ను ప్రారంభించారని తెలిపారు. ఇప్పటికే హర్ష టయోటా కస్టమర్లకు నిరంతర సేవలు అందించి విశ్వాసాన్ని పొందిన్నారు. అదే విశ్వాసంతో నూతన షోరూం మరింత అభివృద్ధి కస్టమర్లకు మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హర్ష టయోటా షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నివాళులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి పట్టణం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఆ మహనీయుడికి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త విద్యా సంస్థలలో చైర్మన్ గా పనిచేస్తూ భారత స్వాతంత్ర పోరాటంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ పాల్గొన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ క్యాబినెట్లో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారని, కానీ 1949లో అప్పటి పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాకత్ అలీ ఖాన్ తో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా మాట్లాడి మంత్రి పదవికి రాజీనామా చేశారు. తదనంతరం హిందూ జాతీయవాద సిద్ధాంతం గల పార్టీ ఈ దేశానికి అవసరమని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ అధినేత గోల్వాకర్ తో చర్చలు జరిపి 1951 లో జన సంఘం ఏర్పాటు చేసి ఆ పార్టీ సంస్థాగత అధ్యక్షులుగా పనిచేశారు. ఈ దేశంలో హిందువులు, ముస్లింలకు ఒకే పౌరస్మృతి ఉండాలని కాశ్మీర్లో ఆర్టికల్ 370 రాజ్యాంగ ప్రకరణ ఈ దేశానికి చాలా పెద్ద ప్రమాదం అని దానికి వ్యతిరేకంగా పోరాడుతూ కాశ్మీర్లో అనుమానాస్పదంగా మృతి చెందారు. వారి ఆశయాలను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్టికల్ 370 రద్దుచేసి నిజమైన నివాళు లర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, సీనియర్ సభ్యులు జీవి అమర్నాథ్, పుణ్యం ఢిల్లీ కుమార్, లింగాబత్తిన గోపాల్ , వాసు యాదవ్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు తాని కొండ్ల భరత్ నాయుడు, దళిత మోర్చా అధ్యక్షులు యతీష్, సోషల్ మీడియా కన్వీనర్ గిరిధర్ సాయి, సురేష్, యువమోర్చ సభ్యులు ధనుష్, మారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాబీస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** పెంపుడు జంతువులు పక్షుల నుండి మనుషులకు వ్యాధులు సగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రపంచ జోనోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశు వైద్యశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పశుసంవర్ధక శాఖ జెడి అబ్దుల్ ఆరిఫ్ సూచించారు. ప్రపంచ జోనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో పస్సంవర్ధక శాఖ జెడి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్ పశు వైద్యశాల అధికారిని డిడి ఏ హెచ్ వి పి సి డాక్టర్ సుబ్బమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై ఆరవ తేదీ రేబిస్ వ్యాధి నిరోధక టీకా మందు కనుగొన్న లూయిస్ జ్ఞాపకార్థం ప్రపంచ జోనోసిస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువులు పక్షుల నుండి మనుషులకు 280 రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిచ్చి కుక్క నుండి వ్యాపించే రేబిస్ వ్యాధి అత్యంత భయంకరమైందని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పెంపుడు జంతువులు పక్షుల నుండి మనుషులకు వ్యాధులు రాకుండా వ్యక్తిగత శుభ్రత పాటించడంతోపాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరగపెట్టిన పాలను తాగడం, బాగా ఉడికించిన గుడ్లు, మాంసం తీసుకోవాలన్నారు. పశువుల కొట్టాల వద్ద నీటి నిలువలు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశం అనంతరం పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాధి టీకాలను పశు సంవర్ధక శాఖ జెడి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది, మున్సిపల్ ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా చింత చెట్ల నరికివేతపై పోలీసులకు ఫిర్యాదు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** తన చింత చెట్లను ఆక్రమంగా నరికివేశారు. అంటూ రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రైతు కథనం మేరకు మండలంలోని చారాల పంచాయతీ ఓడులపేటకు చెందిన సురేంద్ర రెడ్డికి గ్రామానికి సమీపంలోని తన సొంత స్థలంలో రెండు చింత చెట్లు ఉన్నాయని అయితే కొందరు వ్యక్తులతో కలసి అదే గ్రామానికి చెందిన అర్జున్ రెడ్డి తన చింత చెట్లను అక్రమంగా నరికి వేశాడని రైతు వాపోయాడు. ఎలాంటి చెట్లను అక్రమంగా నరికి వేయడం తగదని రైతు తెలిపాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమాజంలో అణగారిన వ్యవస్థ బలోపేతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడని అదేవిధంగా నేటి భవిష్యత్ తరాల వారికి ఆయన మార్గదర్శి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్ మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, చందు, పురుషోత్తం,సారధి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 9న మాజీ సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం




**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 9న బంగారుపాలెంలో నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నడింపల్లి దామోదర్ రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక వెంకటరమణ భవనంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బంగారుపాలెంలో మామిడి రైతులను పరామర్శించేందుకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు అందరూ సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలంలో నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని 19 పంచాయితీలకు సంబంధించిన నాయకులతో సభ విజయవంతం కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు శ్రీరాం భరత్, వరుణ్, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మండల పార్టీ కార్యదర్శి టానాదార్ నాగరాజా, ఎంపీటీసీ సభ్యుడు తొండ శ్రీరాములు, నాయకులు పద్మనాభ రెడ్డి ,రవిచంద్ర రెడ్డి, రాంబాణం శ్రీనివాసులు, రంగన్న, సుబ్రహ్మణ్యం, మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ మహిళల ఉపాధికి వరం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్,బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ అండ్ ఈడబ్ల్యూఎస్ వారి సహకారంత బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం టైలరింగ్, వరదయ్యపాలెం సచివాలయం మేడపైన నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 115 మంది శిక్షణ పొందుతున్నారు.ఇది మా జీవితంలో ఒక కొత్త ఆశ అని, నేర్చుకుని ప్రారంభిస్తే స్వయం ఉపాధి తో పాటు కుటుం బాన్ని కూడా ఆదుకోవచ్చు అని ఓ మహిళ ఆనందంగా పేర్కొంది.ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం లో కాంబాకం,బత్తల వల్లం,వడ్డీపాలెం, కంచెరపాలెం, ముస్లింపాలెం, గౌసియానగర్, రామిరెడ్డి పాలెం, అయ్యావారిపాలెం, పద్మావతి పురం,అవంతి కాలనీ, ఇందిరానగర్, సంతవేలూరు,తదితర ప్రాంతాల వారు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ఏకాదశి పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులు ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు విశేషాలు అలంకరణ గావించారు. ఆషాడం తొలి ఏకాదశిన పట్టణం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారందరికీ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు



కుప్పం, మేజర్‌న్యూస్ : కుప్పం పట్టణం మోడ్రన్ కాలనీ, దలవాయి కొత్తపల్లి ప్రాంతాలలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యలను విచారిస్తూ, సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి తిరుమగళ్, డీకేపల్లి యూనిట్ ఇంచార్జ్ నబి, బూత్ కన్వీనియర్ గనివుల్లా, కో కన్వీనర్ అంజద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, మైనారిటీ యూత్ అధ్యక్షులు అస్లాం, స్థానిక మహిళ అధ్యక్షురాలు షహనాజ్, నాయకులు సోమశేఖర్, ఫరూక్, సమీర్, ఫైరోజ్, ఆర్ముగం, షణ్ముగం నాయుడు, డీకే పల్లి మణి, ఇర్ఫాన్, ప్రకాష్, రవి, సురేష్, స్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 220 221 లో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు పెన్షన్ ఉచితంగా దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ. తల్లికి వందనం కార్యక్రమం. అన్నదాత సుఖీభవ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాల గురించి గ్రామంలో ప్రజలకి వివరించి వారికి అందిన లబ్ధి జరగాల్సినటువంటి పనులు గురించి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం యాదవ. బూతు కమిటీ కో కన్వీనర్లు వెంకటేష్. మాణిక్యం. చిరంజీవులు. ముని బత్తయ్య దినేష్. దేశ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని వెదుళ్ళ చెరువు ఎస్టి కాలనీలో పద్మ మహిళ మండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థి విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం. ఉచిత ట్యూషన్ లో ముందుగా విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని నోట్ పుస్తకం ,పెన్ను, పెన్సిల్, రబ్బరు, ప్యాడు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్టు ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ... ప్రైవేటుగా ట్యూషన్ కు వెళ్లలేని పేద విద్యార్థులకు పద్మ మహిళా మండలి వారి సహకారంతో ఏర్పాటు చేశామని అన్నారు. పేద విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడంలో భాగంగా ఈ ట్యూషన్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ మహిళ మండలి సూపర్వైజర్ శ్రీనివాసులు, టీచర్ అపర్ణ, అంగన్వాడీ టీచర్ గంగాదేవి, మాజీ వార్డ్ మెంబర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.

## మాంబట్టు ఇన్ఫిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్మికులకి వెంటనే వేతనాలు చెల్లించాలి




**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు సెజ్ లో ఉన్న ఇన్ ఫిల్ (సాక్స్) కంపెనీ కార్మికులకి స్కిల్డ్ వేతనాలు ఇవ్వవలసి ఉండగా తక్కువ వేతనం ఇస్తూ అది కూడా ముక్కలు ముక్కలుగా చేస్తున్నారని ఇది ఉద్యోగులకు తీరని నష్టము చేస్తుందని మే నెల జీతం ఇంతవరకు ఇవ్వలేదని అంతే కాకుండా గత మూడు నాలుగు నెలలుగా కార్మికుల దగ్గర నుండి వసూలు చేసినటువంటి పీఎఫ్ కూడా జమ చేయలేదని ఈ విషయమై కార్మికులు సిఐటియు దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన సిఐటియు నాయకులు ఆదివారం కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ తో మాట్లాడారు. అనంతరం కంపెనీ యాజమాన్యానికి రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది . ఇంతవరకు ఎలాంటి మార్పు లేదు. ఇదే విషయాన్ని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా తెలియజేయడం జరిగింది. జీతాలు వెంటనే చెల్లించాలని పిఎఫ్ సక్రమంగా జమ చేసే ఏర్పాటు చేయాలని సీఐటీయూ మీటింగులో తీర్మానించింది డిమాండ్ చేశారు.





## నగరంలోని టూ టౌన్ పోలీసుల తనిఖీలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని ఆదివారం పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరువారం, వైయస్సార్ కాలనీ ఆటో స్టాండ్, కైలాసపురం బృందావనం స్కూల్ పక్కన నాగాలమ్మ టెంపుల్ దగ్గర, రాజు గుడి, పోతం బట్టు మామిడి తోపు వద్ద ఉన్న పాడుబడ్డ బిల్డింగ్, తేనె బండ, బాలంబట్టు ప్రాంతాలలో గంజాయి విక్రయాలపై తనిఖీలు నిర్వహించామన్నారు. సిఐ మాట్లాడుతూ...టూ టౌన్ స్టేషన్ పరిధిలోని గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి వినియోగం, సేవించడం, క్రయ విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు బాని పై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సిఐ నెట్టికంటయ్య హితవు పలికారు. ఈ తనిఖీలో ఎస్. ఐ సుగుణమ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వ అందించిన సుపరిపాలనను, ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించిన మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ఎమ్మెల్యే అన్న రాజా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోపిశెట్టి పల్లి, ఎల్ ఆర్ పేట, కొటార్వేడు పంచాయతీలో ఇంటింటికి వెళ్లారు. ఈ సందర్భంగాతెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్దకి వెళ్లి మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం. రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, బీగాల రమేష్, అన్నామలై, గణేష్, హేమంత్ రెడ్డి , డేటా అనలిస్ట్ కిషోర్ కుమార్, యూనిట్ నెంబర్ 18 యూనిట్ ఇంచార్జ్ రాజా ,రవి, గోవిందరాజులు,కిషోర్ కుమార్ ,మునిరత్నం, పట్టాభి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జయపాల్ నాయుడు సేవలు అభినందనీయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ( ఏపీఎస్ ఆర్టీసీ ) లో సుదీర్ఘకాలం పనిచేస్తూ సంస్థకు జయపాల్ నాయుడు చేసిన సేవలు అభినందనీయమని తిరుపతి ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ (ఎటిఎం) డీఆర్ నాయుడు ప్రశంసించారు. ఏపీఎస్ఆర్టీసీలో 37 సంవత్సరాల పాటు కండక్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గాలి జయపాల్ నాయుడుకు ఆదివారం స్థానిక మురుకంబట్టులోని కె - కన్వెన్షన్ హాలులో అభినందన సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఆర్ నాయుడు మాట్లాడుతూ దాదాపు 13, 505 రోజుల పాటు కండక్టర్ ఉద్యోగం చేయడం చిన్న విషయం కాదన్నారు. ప్రయాణికులతో సరదాగా ఉంటూ విధులు నిర్వహించడం ఆయన ప్రత్యేకతన్నారు. ముఖ్యంగా గతంలో చిత్తూరు - 1, పుత్తూరు, కుప్పంతో డిపోలతో పాటు, ప్రస్తుతం చిత్తూరు - 2 డిపోలో నిబద్ధతతో పనిచేస్తూ మూడు పర్యాయాలు జయపాల్ నాయుడు ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా " ఎకానమీ పర్ కిలోమీటర్ ' ( ఈపీకే ) అవార్డులు అందుకోవడం గొప్ప విషయంగా అభివర్ణించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన జయపాల్ నాయుడును ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పలువురు ఉద్యోగులు, సిబ్బంది దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం కాగా ఈ కార్యక్రమంలో జయపాల్ నాయుడు సతీమణి గాలి లక్ష్మి, కుమారుడు గాలి సందీప్, కుమార్తె గాలి స్పందన, అల్లుడు గురజాల దిలీప్, మనుమడు గురజాల వేదిత్ తో పాటు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పలు ఉద్యోగ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, జయపాల్ నాయుడు బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనం బోల్తా.. బాలుడికి గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బర్నేపల్లి గ్రామానికి చెందిన సురేష్ తన కుమారుడు ఆర్య(5) కలసి పుంగనూరు నుండి ఆదివారం ద్విచక్ర వాహనంలో బర్నేపల్లి పోతుండగా మార్గమధ్యంలో మద్దనపల్లి చెరువు వద్ద కోల్ ఫార్ములా సమీపంలో కుక్కలు అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడ్డారు ఈ ఘటనలో ఆర్యకు తీవ్ర గాయాలయ్యాయి ప్రస్తుతం పుంగునూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## శ్రీకాళహస్తి ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్సవాలు సేవలో ఎంజీఎం హాస్పిటల్స్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం శ్రీ ద్రౌపదీ సమేత శ్రీ ధర్మ రాజులు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ప్రజల రద్దీ అత్యవసర వైద్య సేవల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కార్యనిర్వాహనాధికారి బాపిరెడ్డి ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ ని బ్రహ్మోత్సవాల్లో హాస్పిటల్స్ అంబులెన్సు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలనే కోరిక మేరకు ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ వెంటనే ధర్మ రాజుల స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాస్పిటల్స్ అంబులెన్సు వైద్య బృందాన్ని పంపి బ్రహ్మోత్సవాల్లో ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలు కల్పించారు. ఎంజీఎం హాస్పిటల్ డైరెక్టర్ మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలు ఆరోగ్య దృష్ట్యా హాస్పిటల్స్ ఎప్పటికి ముందుంటుందని తెలిపారు.

## వైభవోపేతం.. అగ్నిగుండ ప్రవేశం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా పట్టణంలో





వెలసిన ద్రౌపతిదేవి సమేత ధర్మరాజ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజు ఆదివారం అగ్నిగుండ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు ఆదివారం ఉదయం కూడా విశేష సంఖ్యలో కంకణాలు కట్టించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణాహుతి పూజలతో అగ్నిగుండాన్ని వెలిగించారు. సాయంత్రా



నికి అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు స్నానాలు ఆచరించి, పసుపు వస్త్రాలు, ఒంటినిండా గంధం, పూలాలంకరణలతో క్యూ లైన్లోకి చేరుకున్నారు. ద్రౌపదీ దేవి ఉత్సవమూర్తికి విశేషాలంకరణలు చేసి అగ్నిగుండం ముందు నిలిపారు. ఆలయ పూజారులు అగ్నిగుండాన్ని సిద్ధం చేసి పూజల అనంతరం మల్లెపూల బంతిని నిప్పుల్లో విసిరారు. పూబంతి వికసించటంతో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ఆలయ పూజారి అగ్నిగుండంలో ప్రవేశించి పూబంతిని తీసుకొని ఆలయంలోకి చేర్చారు. అనంతరం భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆలయ అధికారులు, పోలీసులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అగ్నిగుండం మహోత్సవం ప్రశాంతంగా సాగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈఓ బాపిరెడ్డి పర్యవేక్షించారు. బిజెపి నాయకులు కోలా ఆనంద్, నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు ఈ విశేష ఉత్సవంలో పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం
### జర్నలిస్ట్ పిల్లలకు ప్రతిభ పురస్కారాలు ప్రధానం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన జర్నలిస్టు పిల్లలకు ప్రతిభ పురస్కారాలను ఆదివారం అందజేశారు. మొత్తం 27 మంది విద్యార్థులకు నగదుతో కూడిన ఈ అవార్డులను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందించారు. ఆయన మాట్లాడుతూ విద్య పట్ల ప్రతి ఒక్కరు ఇష్టాన్ని పెంచుకోవాలన్నారు. చిన్నతనం నుంచి లక్ష్యం పెట్టుకుని చదవాలని చెప్పారు. ఆ లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి ఉన్నత చదువులు వైపు అడుగులు వేయాలన్నా రు. గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మీ జీవితానికి రాచబాటలు వేసుకోవాలంటే చదివుతోనే సాధ్య మవుతుందన్నారు. గడిచిన నాలుగేళ్లుగా జర్నలిస్ట్ పిల్లలకు ప్రతిభ అవార్డులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టు పిల్లలను ప్రోత్సహించాలని, విద్యతో కలిగే ప్రయోజనాలను తెలియ చెప్పాలన్న సంకల్పంతోనే ఈ అవార్డుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో ఎం ప్రవీణ్ కుమార్ ఎం లోకేశ్వరి ఎం శోభిత 600/ 556 పిల్లలను అభినందించడం ద్వారా వారిలో మరింత ప్రేరణ తీసుకురావచ్చన్నారు. ఇలాంటి అవార్డులతో రేపటి తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకుం టారన్నారు చదువు వైపు మరింతగా ప్రేరేపిం చాలన్న ఉద్దేశంతోనే ఈ అవార్డులను కొనసాగిస్తున్నామన్నారు నగదు అవార్డులను ఇచ్చేందుకు ముందు కూర్చున డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంకి ప్రెస్‌క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు నగదుతో పాటు జ్ఞాపకతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు లావణ్య కుమార్, జాయింట్ సెక్రటరీ జగదీష్, విజయ్ యాదవ్ ఈసీ మెంబర్‌లు చంద్ర మోహన్ బాలయ్య కో ఆప్షన్ సభ్యుడు పులుగోరు శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



నేటి దినపత్రిక సూర్య కు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా వార్తల రూపంలో వెలికి తీసి వాటి పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తున్న నేటి సూర్య దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రమణా రెడ్డి V.R. గ్రానైట్స్
సుగాల మిట్ట, మదనపల్లి రోడ్డు, పుంగనూరు.



విలేకరులు కావలెను


నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116


## లోకేష్‌కు ఘన స్వాగత ఏర్పాట్లు

**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఘనంగా స్వాగత ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఆదివారం రాత్రి రేణిగుంట నుంచి నెల్లూరుకు వెళుతున్న లోకేష్‌కు 16వ నంబర్ జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వద్ద భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులతో స్వాగతం పలికారు. స్వాగత ఏర్పాట్లును ఎంఎల్‌ఏ దగ్గరుండి పర్యవేక్షించారు. లోకేష్ కర్యాక్రమంలో పాల్గొనేందుకు తరలి వచ్చిన కార్యకర్తలు, నాయకులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తానంకి నానాజి మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశ్తేఖర్ రెడ్డి(చిల్లకూరు) వెంకటేశ్వర్లురాజు (గూడూరు రూరల్) పులిమి శ్రీనివాసులు (గూడూరు పట్టణం)., పలగాటి భాస్కర్‌రెడ్డి (కోట) దువ్వూరు మధుసూదన్ రెడ్డి (వాకాడు) కిషోర్‌నాయుడు(చిట్టమూరు) ఆద్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, చిల్లకూరు పట్టాభిరెడ్డి, అబ్దుల్ రహీమ్, నిమ్మకాయల నరసింహులు, జలీల్ అహ్మద్(కోట), మోహన్‌రెడ్డి (కోట), పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మానవాళి, జంతువుల ఆరోగ్యకరమైన జీవనం కోసమే యాంటీ రేబిస్ టీకాలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మానవాళి, జంతువుల ఆరోగ్యకరమైన జీవనం కోసమే యాంటీ రాబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం పశువైద్యాధికారి డాక్టర్ దయాకర్ చెప్పారు.ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సత్యవేడు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆస్పత్రి ప్రాంగణంలో పలు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ పశుపక్షాదులతో మానవాళికి ఆది నుంచి సంబంధం ఉందన్నారు.అయితే జంతువుల నుంచి కొన్ని వ్యాధులు సంక్రమించడానికి అవకాశాలు ఉందన్నారు. ఈ నేపథ్యంలోని పిచ్చికుక్క మనిషిని కరిచినట్లయితే ప్రమాదకరమైన రేబిస్ వ్యాధి వస్తుందన్నారు అందువల్ల ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ఏడాదికి ఒకసారి జంతువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.ఈ క్రమంలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడానికి 500 డోసులు అందుబాటులో ఉందన్నారు.అంతకుమునుపు డాక్టర్ దయాకర్ 13 పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది సుందరం,విల్ బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రాజమోహన్ బాబు సేవలు చిరస్మరణీయం

**- ఘనంగా రాజమోహన్ బాబు పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం**

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చేలా అందరిచేత బాబాయ్ అని ఆత్మీయంగా పిలుచుకునే ప్రధానోపాధ్యాయుడు రాజమోహన్ బాబు సేవలు అనిర్వచనీయం చిరస్మరణీయం అని ఎంఈవోలు సరస్వతి, మునిసుబ్రమణ్యం అన్నారు. వరదయ్యపాలెం ఆర్ ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం రాజమోహన్ బాబు పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశంను ఉపాధ్యాయులు కుటుంబసభ్యులు ఆత్మీయులు ఆప్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆయన తన శేష జీవితాన్ని విద్యాసేవకు అంకితం కావాలని పలువురు విన్నపం మేరకు తనకు ఉన్నత జీవితాన్ని అందించిన విద్యాసేవకు పునరంకితం అవుతానని రాజమోహన్ బాబు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలువురు నాయకులు బాబాయ్ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. టీడీపీ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి పన్నేం నిర్మల్, మునిభూషణమ్మ ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి, ప్రధానోపాధ్యయుడు మొహిద్దీన్, విశ్రాంత ఉపాధ్యాయులు హరిగోపాల్ రెడ్డి, సురేంద్రమూర్తి, రామకృష్ణారెడ్డి, రసూల్ సాహెబ్,శాంతి ఉపాధ్యాయులు బందిల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ అధ్యక్షునిగా పార్థసారధి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ నగర్ కాలనీ రోటరీ క్లబ్ అధ్యక్షులుగా శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ న్యాయవాది పసుపులేటి పార్థసారథి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు, స్థానిక రోటరీ భవన్ లొ జరిగిన 2025. 2026 సంవత్సరం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన



అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా పి .సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులకు మాజీ రోటరీ సభ్యులు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సార్వత్రిక సమ్మెకు టీటీడీ ఉద్యోగుల మద్దతు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మికుల ప్రయోజనాలకు- వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9 వ తేదీన సార్వత్రిక సమ్మె జరుగుతున్నది సీపీస్ విధానాన్ని రద్దు చేసి లక్షలాది మంది ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేసి వారి హక్కులను హరింపజెశారు, పోరాడి సాధించుకున్న 8.00 గంటల పనిని 12.00 గంటలకు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేస్తున్నాము. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కాని %ణూ% లు కూడా ఇవ్వకూడదనే దుర్మార్గమైన చట్టాన్ని పార్లమెంట్ లో చట్టం చేసారు.మహిళలు ను కూడా నైట్ షిఫ్ట్ లలో పనిచెయ్యాలని ఇటీవల రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణం. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటికరించడం వలన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను అంబాని ఆదానిలకు కట్టబెట్టాలని జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకస్తున్నాము. కార్మికులు హక్కులను కాలరాసే విధంగా 4 లేబర్ కోడ్ ల ను ప్రవేశపెట్టి ఉద్యోగులు సంఘం పెట్టుకొనే హక్కును కాలరాస్తున్నారు, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం అయినప్పటికీ... కమీషన్ వేయకపోవడం %ణూ% లు ఇవ్వకపోవడన్ని ఉద్యోగులు వ్యతిరేకి స్తున్నారుఈ విధానాలకు వ్యతిరేకం గా జరిగే నిరసనలో ఉద్యోగులు పాల్గొని జయప్రదం



చెయ్యాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించడమైనది. ఈ సమావేశంలో టీటీడీ %ూఔఖఖీ% నాయకులు గోల్కొండ వెంకటేశం కాటా గుణశేఖర్, పట్నం దయాకర్, నైనార్ పద్మనాభం, వేణుగోపాల్, ధార రవికుమార్ ఆదిలక్ష్మి, ముని కిరణ్ కుమార్, ధనంజేయులు, శ్రీనివాసులు, కృష్ణమూర్తి,మధు, ప్రభాకర్, శంకరరెడ్డి, పురుషోత్తం, నర్సింహులు, గోవిందప్ప, బాలాజీ, నవీన్, మోహన్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మరాజులు స్వామి సేవలో

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు, అంజూరు శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మారాజుల స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి అమ్మవార్లను శ్రీకాళహస్తి మాజీ



శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ప్రదక్షణ మార్గంగా శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం జరగనున్న అగ్నిగుండ మహోత్సవంలో భక్తులందరూ తగు జాగ్రత్తలు పాటించి జాగ్రత్తగా అగ్నిగుండం ప్రవేశం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పగడాల రాజు, శివ యాదవ్,మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, బుల్లెట్ జయశ్యామ్,ఆవుల శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, రామచంద్ర రెడ్డి, కొల్లూరు హరినాథ్ నాయుడు, పెరుమాళ్ చౌదరి,వేలూరు రమేష్, షేక్ అస్లాం, ఫజల్, బాబు,జయ కృష్ణ, సూరి, రవి, సుధీర్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పనిచేయుట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలి

**నగరి, మేజర్‌న్యూస్:** గత పది రోజులు సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ నగరి మున్సిపల్ కార్మికుల విస్తృత స్థాయి సమావేశం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో కార్మికుల హక్కులను కాపాడటానికి కనీస వేతనాలు అమలు బయలు చేయడానికి ఉద్యోగ భద్రత కల్పించడానికి అనేక డిమాండ్లతో నేల 9వ తారీఖున జరుగు సమ్మెలో అందరూ పాల్గొనాలని జయప్రదం చేయాలనిపించారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ఉన్నారని ఇప్పటికి పిఎఫ్ పెండింగ్లో ఉందని డబ్బులు కట్టాలని అనేకసార్లు అధికారులు దృష్టికి తెచ్చిన ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు పూర్తిస్థాయిలో ఈఎస్ఐ కార్డులు కూడా ఇవ్వలేదు సుమారు పదిమంది కార్మికుల పైన చనిపోవడం జరిగింది వారికి ఇంతవరకు పీఎఫ్ లైన్ జరగలేదు కావున పెండింగ్లో ఉన్న పిఎఫ్ చెల్లించి చనిపోయిన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో శానిటేషన్ కార్మికుల వర్తించ చేయాలి పరుగులను ప్రతి కార్మికుడిగా ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . నగరి మున్సిపాలిటీలో జనాభా పెరుగుదల అనుగుణంగా జనాభా ప్రాతిపదికన కార్మిక సంఖ్యను కూడా పెంచి ,పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు



మున్సిపాలిటీలో పని చేయు ఇంజనీరింగ్ విభాగం మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని 10 రోజులుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 36 ప్రకారం నైపుణ్యం కలిగిన కార్మికులకు 24,500 ఆన్ స్కిల్డ్ కార్మికులకు 21000 వేతనం వాళ్ళని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రత్యక్ష పోరాటాలకు ఏఐటీయూసీ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. కావున ప్రభుత్వ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి నాయకులు నాగరాజు సతీష్ చినురాసు దశరథ సుబ్రహ్మణ్యం వెంకటమ్మ ఎల్లమ్మ పార్వతి రాజేంద్ర ఎఐటియుసి నాయకులు శేఖర్,యేసయ్య,సుబ్రహ్మణ్యం, యువజన సంఘం నాయకులు ముత్తు వేణుగోపాల్ కుమారేశన్ సురేష్ రాజ్ కోటి రాజేంద్ర కార్మికులు పాల్గొన్నారు.

## డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు దేశానికి స్ఫూర్తిదాయకం



– బిజెపి అధ్యక్షులు దయాకర్

**గూడూరు, మేజర్ న్యూస్:** డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు భారతీయులకు స్ఫూర్తి దాయకమని గూడూరు అర్బన్ మండలం బిజెపి అధ్యక్షులు కే దయాకర్ పేర్కొన్నారు. ఆదివారం నగర బిజెపి కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు దేశ ప్రజలకు ఆదర్శమన్నారు. బిజెపి సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ ఒక దేశంలో పెద్ద ప్రధానులు రెండు జాతీయ పతాకాలు రాజ్యాంగంలో ఉండకూడదని వ్యతిరేకించిన గొప్ప హిందూ వాదనే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నాయకులు గుంజి శ్రీనివాస్ రావు, ఐ సురేష్ బాబు, కో కన్వీనర్ కే నరేంద్ర, గుమ్మడి శ్రీనివాస్, సిహెచ్ శివ, సిహెచ్ నిరంజన్, జి సాయి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి మరణ శాసనం



**గూడూరు, మేజర్ న్యూస్:** మోడీ ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి కొనసాగుతున్న 44 చట్టాలలో ముఖ్యమైన 29 చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లును కార్మిక వర్గానికి మరణశాసనంగా మార్చిందని సిఐటియు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరులోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఏర్పాటుచేసిన ప్రజాసంఘాల విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ కోడ్ ల ద్వారా సంఘాలు పెట్టుకోవడం, కష్టతరం అవుతుందన్నారు, సంఘాలు బేరసారాల శక్తిని కోల్పోతాయని, యజమానికి విపరీతమైన అధికారాలు అప్పజెప్పడం అవుతుందని, సాధారణ కార్మికులకు ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ బోనస్, గ్రాడ్యుటి,పెన్షన్, అందని ద్రాక్ష పండ్లు అవుతాయన్నారు, కనీస వేతనం అమలు కాదని, క్యాంటీన్ అంబులెన్స్, లాంటి కనీస సౌకర్యాలు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఈ ప్రమాదకరమైన కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. పామంజి మణి అధ్యక్షతన జరిగిన సి.ఐ.టి.యు మండల విస్తృత సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రావతి, ప్రభావతి, ఆశ సంఘం నాయకురాలు ఉష, వి.ఆర్.ఏ సంఘం నాయకులు సుబ్బయ్య, రామయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఆటో సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గండికోట మధు, బండి కిష్టయ్య, జిలాని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నారాయణ, ముత్యాలయ్య, మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ధారా కోటేశ్వరరావు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎలకమిట్ట ఎస్టీ కాలనీలో చేతి బోరు పంపు ఏర్పాటు



**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగ గ్రామం ఎలకమిట్ట ఎస్టీ కాలనీలో సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీలో మహిళలు త్రి ఫేస్ కరెంటు 7 గంటలు సప్లై సమయంలో మాత్రమే కరెంటు మోటార్ ద్వారా నీళ్లు వస్తున్నాయి మిగతా సమయంలో త్రాగునిటీ సమస్య అధికంగా ఉంది అని విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని సంప్రదించి సంబందించిన ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈతో మాట్లాడి 24 గంటలలో బోర్ చేతిపంపు బిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలకమిట్ట ఎస్టీ మహిళలు ఆనందం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజనాయుడు కి,నాయకులకు కృత్జ్ఞతలు తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వ ర్యంలో భక్తులకు మజ్జిగ. పులి హెూర పంపిణీ కార్యక్రమం ధర్మరాజుల స్వామి దేవాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, కుమార్, కాపునాడు టౌన్ ప్రెసిడెంట్ మరియు జనసేన నాయకులు పగడాల ప్రతాప్, ఈర్ల చిరంజీవి, తొట్టంబేడు మండలం పేట చంద్ర, సూరిబాబు, పర్వతాల హరికృష్ణ, మహేష్, గంధం, శ్రీను, లక్ష్మణ్, మణి, పసల సురేష్, చందు, రాజా, నవీన్ చంద్ర శేఖర్ వీర మహిళ కవిత పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతతోనే పరిపాలన సాధ్యం

**గత ప్రభుత్వ హాయంలో బీసీలు అణిచివేయబడ్డారు**
**జిల్లా వ్యాప్తంగా బీసీ భవన్ల నిర్మాణాలు**
**బీసీల ఆత్మగౌరవ సభలో మంత్రులు**



**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** బీసీలు అంటే వెనుకబడిన తరగతులకు చెందిన వారు కారని, ముందుండి నడిపే జనసంద్రమని వారంతా ఐక్యంగా ఉంటే బీసీల పరిపాలన సుసాధ్యమవుతుందని రెవిన్యూ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, బీసీ మంత్రిత్వ శాఖ మంత్రులు అనగాని సత్యప్రసాద్, వై.సత్యకుమార్, సవితలు అన్నారు. ఆదివారం తిరుపతి నగరంలోని ఇందిరా మైదానంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బీసీ ఆత్మగౌరవ భరోసా సభను నిర్వహించారు. ఈ ఆత్మగౌరవ భరోసా సభకు వందలాదిగా బీసీ సంఘాలకు చెందిన వారు హాజరయ్యారు. రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు నందమూరి తారక రామారావు బీసీలను ముందుంచి రాజ్యాధికారాన్ని పొందారని అటు తర్వాత నరేంద్ర మోడీ ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో బీసీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సముచిత స్థానాన్ని పొందామన్నారు. ఏపీ క్యాబినెట్లో కీలకమైన శాఖలు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే నిర్వహించడం ఇందుకు నిదర్శనం అన్నారు. బీసీల జీవన ప్రమాణాలు మారడం కోసం ఐక్యం ఉండా లని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో పెత్తందారులను కాదని ఓ బిసి అయిన తనను గెలిపించడానికి తాను కోరకపోయిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు ధర్మవరం కు వచ్చి తన తరపున ప్రచారం చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి పరామర్శాల పేరుతో బల ప్రదర్శనలు చేస్తూ సొంత కార్యకర్తలను చక్రాల కింద నలిపేస్తున్నారన్నారు. వైసిపి హాయంలో బీసీ మంత్రులనే మార్చారు గానీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని ఎక్కడ మార్చలేదన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. రిజర్వేషన్లు అమలు చేస్తే అసమర్ధులను ప్రోత్సహించడమేనని పార్లమెంటు సాక్షిగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. బీసీ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే అన్ని రంగాల్లో బీసీలకు సమానత్వపు అభివృద్ధి, గుర్తింపు లభిస్తోందన్నారు. వైసిపి హాయంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, భౌతిక దాడులకు దిగడం జరిగిందని, నేడు కూటమి పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ స్వేచ్ఛగా ఉన్నారని అన్నారు. 2014లో రాష్ట్రవ్యాప్తంగా బీసీల బలోపేతం కోసం టిడిపి ప్రభుత్వం బీసీ భవన్‌లను నిర్మాణం చేయాలని తలపెట్టిన అటు తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం దానిని తుడిచి వేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్య బీసీ నేతలు బీసీల ఆత్మ గౌరవ భరోసా సభకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరసారత్నం, బీసీ సంఘాల సీనియర్ నాయకులు ఆల్మెన్ రాజు, మాజీ ఎమ్మెల్యే మోహన్, బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజుగౌడ్, కార్యదర్శి ఆవులపాటి బుజ్జిబాబు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత యాదవ్, నరేంద్ర, నరసింహ చారి, మాజీ ఎంపీ వరప్రసాద్, నాయకులు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖ మంత్రి సత్య కుమార్‌తో బిజెపి నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** తిరుపతి పర్యటనకు విచ్చేసిన అంధ్రప్రదేశ రాష్ట్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమం. వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు బిజెపి నేత కోలా ఆనంద్ తిరుపతి రైల్వేస్టేషన్ నందు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించడం జరిగింది.

# వైభవంగా ముగిసిన అగ్నిగుండ మహోత్సవం



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు ఆదివారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు.ఆలయం వద్ద హెూమం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అగ్ని గుండాన్ని వెలిగించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి 638 మంది కంకణం ధరించినవారు అగ్నిగుండంలోకి ప్రవేశించారు. రాత్రి ఆలయం వద్ద అగ్నిగుండంలో ఉన్న అగ్ని ద్రౌపతి అమ్మవారికి వాడి బాలు కట్టిన తర్వాత పోతురాజు మరియు భక్తులు అగ్నిగుండంలోకి ప్రవేశించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాట్య కళామండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగాల అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. తోట విజయ నాయుడు కుటుంబ సభ్యులు బలిజ కులస్తులు ఉభయ దాతలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అగ్నిగుండ ప్రవేశంలో ఎటువంటి సంఘటన జరగకుండా సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో ప్రతి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన వారందరికీ ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.





# రెబిస్ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ ఉత్తమం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రెబిస్ వ్యాధి నివారణకు ముందస్తు వాక్సిన్ ఎంతో ఉత్తమమని, దీని ద్వారా ప్రాణహాని నియంత్రించడానికి మార్గం శుభకరమవుతుందని వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డా.జగపతిరామయ్య తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం వెటర్నరీ సైన్స్ కళాశాల, వెటర్నరీ పబ్లిక్ హెల్త్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా హైరిస్క్ ఎక్స్పోజ్డ్ గ్రూప్ కోసం, ప్రోఫిలాక్టిక్ యాంటీ-రాబీస్ వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించారు. వెటర్నరీ సైన్స్ ఫ్యాకల్టీ, సిబ్బంది, క్లినికల్ రొటేషన్స్‌కు హాజరయ్యే విద్యార్థులకు రుయా హాస్పిటల్, ఎపిడెమియాలజీ బృందం ద్వారా తొలి డోస్ టీకా వేశారు. ఇందులో మొత్తం 130 మంది విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది. రాబీస్ వ్యాధిని నివారించే చర్యగా తొలి డోసు ను పొందారు. కాలేజ్ అసోసియేట్ డీన్ డా.జగపతి రామయ్య మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధులను నివారించ డంలో అవగాహన, సమయానికి వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గాలు అని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రెబిస్ వ్యాధి లక్షణాలను గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వెటర్నరీ పబ్లిక్ హెల్త్ విభాగాధిపతి డా.సి.ఎస్.శ్వేత మాట్లాడుతూ మనుషుల, జంతువుల మధ్య పరస్పర స్నేహపూర్వకత పెరుగుతున్న నేపథ్యంలో జూనోటిక్ వ్యాధులపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. ప్రజలు, ముఖ్యంగా పెంపుడు జంతువుల యజమానులు, తమ జంతువులకు ప్రతి సంవత్సరం ఎంటీ రెబిస్ టీకా వేయించుకోవడమే కాక, తాము ప్రమాదానికి గురయ్యే సందర్భాల్లో ముందస్తుగా వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ ఆచార్య జగపతి రామయ్య అన్నారు. ప్రపంచ జనోసిస్ దినోత్సవ సందర్భంగా ఆదివారం వెటర్నరీ కళాశాలలో 606 కుక్క లకు యాంటీ రెబిస్ టీకాలు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం డీన్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ ప్రొఫెసర్ కె.వీర బ్రహ్మయ్య హాజరై మాట్లాడారు. నగరంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు పెంపుడు కుక్కలు కలిగిన నిర్వాహకులు వాటికి రెబిస్ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య చికిత్స సముదాయం విభాగ అధిపతి ప్రొఫెసర్ వి.వైకుంఠరావు, ఈ విభాగ సిబ్బంది డాక్టర్. ధనలక్ష్మి, డాక్టర్ రఘునాథ్, డాక్టర్. భారతి, డాక్టర్ నస్రీన్, డాక్టర్. శివనాగరాజు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం పదిరకాల జాతుల కుక్కలకు ఉచితంగా యాంటీ రెబిస్ టీకాలు వేశారు.





## రుద్రకోటి సదాశివంను సన్మానించిన మంత్రి నారా లోకేష్

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా పర్యటనకు వెళుతున్న రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం రాత్రి రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వాట్ సదాశివం అంటూ తనకు వేసిన శాలువను తిరిగి రుద్రకోటి సదాశివం కు వేసి సత్కరించారు. అనంతరం మంత్రి లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.



## సేవాతో సమాజ హితంకు కృషి చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విస్తృతమైన సేవా కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా చేపడుతూ తద్వారా సమాజ హితం కోసం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ అడ్వైజరీ బోర్డ్ సభ్యుడు డాక్టర శ్రీధర్ విఠలం పిలుపునిచ్చారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రిజనల్ అధ్యక్షు రాలు తహసున్నీషా బేగం ఆధ్వర్యంలో శిల్పారామంలో ఆదివారం రీజనల్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రీజనల్ స్థాయిలోని క్లబ్ ప్రతినిధులు, ట్రైనర్స్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీం వర్క్ గురించి సభ్యులకు శిక్ష "కల్పించడంతో పాటు చేపట్టాల్సిన పనుల గురించి తెలియజేశారు. అనంతరం రీజనల్ అధ్యక్షురాలు తహసున్నీషా బేగం మాట్లాడుతూ లీడర్ షిప్ గురించి క్వాలిటీ లక్షణాల గురించి సభ్యులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా నిరంతరం పని చేస్తూ సంస్థ లక్ష్యాలను నెరవేర్చడంతో సఫలీకృతం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ సంస్థ వ్యవస్థాపకులు నాగేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పిఎస్.కుమార్, మాధవి, నారీ సెల్ ఆర్గనైజర్ రూప్సీ, సాగరిక, సర్వీస్ డైరెక్టర్ లత, జయశంకర్, బిజినెస్ రీజనల్ డైరెక్టర్ మునీంద్ర, ట్రైనింగ్ డైరెక్టర్ ముఖేష్, సభ్యులు విజయ్ పాల్గొన్నారు.

## శంకర్ నేత్రాలయ శిబిరానికి విశేష స్పందన

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరంనిర్వహించారు.వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు పురుషులు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు 50మందిని ఎంపిక చేసినట్టు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులో చెన్నై శంకర్ నేత్రాలయం తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందన్నారు.ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్ తట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ ప్రభ, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, క్లబ్ టి. కే షణ్ముగం, బాలాజీ యాదవ్ , గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం





**నాయుడుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్బాబుకు తిరుపతి జిల్లా నాయుడుపేటలోని విన్నమాల జాతీయ రహదారి క్రాస్రోడ్డు వద్ద సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంలు ఘన స్వాగతం పలికారు. నెల్లూరులోని బారా షాహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ వేడుకలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన వెళుతున్న క్రమంలో విన్నమాల క్రాస్రోడ్డు వద్ద ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్బాబు నాయకులు, కార్యకర్తలతో ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మంత్రి లోకేష్ సారథ్యంలో ఎమ్మెల్యే విజయశ్రీ ఇటీవల విద్యుత ఘాతానికి గురై మృతిచెందిన మునీశ్వర్ కుమార్తెలు రోహిత, బిందులకు రూ 2లక్షల నగదును అందజేశారు.

## పోటెత్తిన భక్తులు... పొంగళ్ళు పెట్టి మొక్కులు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ ద్రౌపదీ దేవి సమేత ధర్మరాజస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఆదివారం ఆలయంలో భక్తులు పోటెత్తారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని పొంగళ్ళు పొంగించారు. ఆలయానికి ఎదురుగా నిలిపిన ఖడ్గం ముందు కుంభాలు వేసి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అగ్నిగుండంలో ప్రవేశించే భక్తులు ఉదయం నుంచి కంకణాలు ధరించేందుకు ఆలయానికి చేరుకోవడంతో మరింత సందడిగా మారింది.

